ఇష్టానుసారం అబార్షన్ చేస్తే కఠిన చర్యలు

● డీఎంహెచ్ఓ శ్రీనివాస్

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ శ్రీనివాస్

నీలగిరి, నవంబర్ 6 : ఆస్పత్రుల్లో జరిగే అబార్షన్లకు కచ్చితమైన కారణం ఉండాలని, ఇష్టానుసారంగా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. బుధవారం తన చాంబర్‌లో పీసీపీఎన్‌డీటీ యాక్ట్‌పై జిల్లా సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజు రోజుకు అమ్మాయిల నిష్పత్తి తగ్గిపోతుందని, ఇది చాలా ప్రమాదకరమని అన్నారు. ఆడపిల్లల లోటు సమాజానికి తీరని చేటన్నారు. సమాజంలో స్త్రీ, పురుషులు సమానమని, వారి మధ్య వివక్ష చూపవద్దని సూచించారు. గర్భిణుల ఆరోగ్యాన్ని పర్యవేక్షించడంతో పాటు ఆమె ప్రసవం అయ్యే వరకు ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు మానిటరింగ్ చేయాలన్నారు. గైనకాలజిస్ట్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎంటీపీ మాత్రలు అమ్మవద్దని ఆదేశించారు. సమావేశంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల గైనకాలజీ హెచ్ఓడీ డాక్టర్ స్వరూపారాణి, పీడీయాట్రిక్ హెచ్ఓడీ డాక్టర్ వందన, ఎంసీహెచ్ పీఓ డాక్టర్ అరుంధతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ వేణుగోపాల్‌రెడ్డి, పీపీ కృష్ణయ్య, డెమో తిరుపతిరెడ్డి, గైనకాలజిస్టు సుచరిత, ఎన్‌జీఓ గీతాగ్రామ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలి

● అదనపు కలెక్టర్ శ్రీనివాస్

కేతేపల్లి : ఇనుపాములలో ధాన్యం తేమశాతాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నకిరేకల్/కేతేపల్లి, నవంబర్ 6 : కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ట్యాబ్‌లో ఎంట్రీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. బుధవారం నకిరేకల్ మండలంలోని తాటికల్, చీమలగడ్డ, కేతేపల్లి మండలం ఇనుపాములలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేశారు. ధాన్యం తేమ శాతాన్ని, రైతులకు కల్పించిన సౌకర్యాలను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. 17 శాతం తేమతో వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ఆదేశించారు. ఆయన వెంట ఆయనతో పాటు జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు, మేనేజర్ హరీశ్, తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, పీఏసీఎస్ సీఈఓ జగన్‌మోహన్‌రెడ్డి, సెంటర్ ఇన్‌చార్జి నాగరాజు, కేతేపల్లిలో ఏఓ బి.పురుషోత్తం, ఏఈఓ నాగరాజు, వెంకన్న పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ పీఓకు ఎంజీయూ వీసీ అభినందన

ఎన్ఎస్ఎస్ పీఓ జానిపాషాను అభినందిస్తున్న వీసీ అల్తాఫ్ హుస్సేన్

రామగిరి, నవంబర్ 6: వెస్ట్ జోన్ ప్రీ రిపబ్లిక్ పరేడ్-2024కు ఎంపికైన ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం అధికారి ఎస్‌కే జానిపాషాను బుధవారం వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అభినందించారు. రిపబ్లిక్ పరేడ్‌లో తెలంగాణ వలంటీర్లు ప్రతిభ చూపేలా చూడాలని సూచించారు. ఆయన వెంట ఎంజీయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.మద్దిలేటి, నడిగూడెం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ ఉన్నారు.

సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందించాలి

● రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

మిర్యాలగూడ, నవంబర్ 6: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా రైతులు పండించిన సన్న రకం ధాన్యానికి ఎలాంటి షరతులు లేకుండా రూ.500 బోనస్ అందించాలని రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సన్న ధాన్యాన్ని రైతులు కేవలం మిల్లుల వద్దనే అమ్మే అవకాశం ఉందని, కానీ ప్రభుత్వం ఐకేపీ కేంద్రాల్లో అమ్మినవారికి మాత్రమే బోనస్ ఇస్తామని మెలిక పెట్టడం రైతులను మోసగించడమే అన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి రూ.7,500 ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం వానకాలం సీజన్ ముగుస్తున్నా ఇంత వరకు ఇవ్వలేదన్నారు. రైతు భరోసా ఇవ్వలేని ప్రభుత్వం బోనస్ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. ఈ విషయమై రైతులంతా ఎమ్మెల్యేలు, మంత్రులను ప్రశ్నించాలన్నారు. పార్టీలకతీతంగా రైతులంతా ఏకమై తమకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ 46శాతం మందికి కూడా దక్కలేదని, మిగతా రైతులకు కూడా వందశాతం రుణమాఫీ చేయాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మట్టపల్లి సైదులుయాదవ్, మార్కెట్ డైరెక్టర్ జగదీశ్, మాజీ సర్పంచ్ రవీందర్ పాల్గొన్నారు.

అంజన్‌రావు మృతికి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల సంతాపం

మర్రిగూడ, నవంబర్ 6 : మండల కేంద్రానికి చెందిన ఆయుర్వేద వైద్యుడు పొనుగోటి అంజన్‌రావు బుధవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వారి ఇంటికి వెళ్లి అంజన్‌రావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్, మాజీ ఎంపీపీలు మెండు మోహన్‌రెడ్డి, అనంత రాజు గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పందుల యాదయ్య, రైతుబంధు సమితి మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశ్ గౌడ్, మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తోట కూరి శంకర్ యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు రాపోలు యాదగిరి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

INDUSIND BANK LTD.
COMMERCIAL VEHICLE FOR SALE
1). TATA ACE GOLD BS VI PETROL, TS29TB0069.
2). TATA ACE GOLD BS VI DIESEL TS29TB5373.
3). TATA ACE GOLD BS VI DIESEL TS29TB7669.
4). TATA ACE GOLD BS VI DIESEL, TS29TB9051.
5). BAJAJ MAXIMA DIESEL, BS VI, TS29TB7546.
Cell: 7337351819
D.No.797, 1st floor Bharath Reddy Complex, Opp : MRO Office, Mani Road, Kodad-508206

PLOT FOR SALE
Warangal Highway @ Bhongiri HMDA Layout, 150 Sq. yd. Price: 4 Lakh, Project by Incredible India, Name as Wild Stone Project. Contact: 9518784330

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

WANTED HELPERS
★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

CHANGE OF NAME
★I, AFREEN KHANAM (Old Name) W/o. ABDUL HAMEED KHAN, R/o. H.No: 2-1-260, STREET: DUBBA WADA, Mandal: METPALLY-505325, District Jagtial, Telangana, Have changed my name as AFREEN NAAZ.
NTK-325733

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి

● జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండలో ఇండ్లకు స్టిక్కరింగ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ త్రిపాఠి

నల్లగొండ, నవంబర్ 6: సమగ్ర కుటుంబ సర్వే కోసం ఇండ్ల వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని బీటీఎస్‌లో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను తనిఖీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఇంటింటి సర్వే వివరాలు ఇచ్చేందుకు ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, దీని వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఈ నెల 8 వరకు ఇండ్ల జాబితాను రూపొందించి స్టిక్కర్లు అంటిస్తారని, ఆ తర్వాత 75 ప్రశ్నలతో వివరాల సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు ప్రజలు ఆధార్, రేషన్, ధరణి పట్టాదారు పాస్‌బుక్ సిద్ధంగా ఉంచుకొని ఎన్యూమరేటర్లకు వివరాలు తెలియజేయాలని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి సేకరించిన డేటాను ఎప్పటికప్పుడే ఆన్‌లైన్ చేయనున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు సర్వే విషయమై టాంటాం చేయించాలని సూచించారు. గ్రామస్థాయిలో సూపర్‌వైజర్లు, మండల స్థాయిలో ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ నోడల్ ఆఫీసర్లుగా పర్యవేక్షణ ఉంటుందని పేర్కొన్నారు. ఆమె వెంట ఆర్డీఓ ఆశోక్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ముసాబ్ అహ్మద్, ఎన్యూమరేటర్లు ఉన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

చండూరు : మున్సిపాలిటీలో జరుగుతున్న సమగ్ర కుటుంబ సర్వేను కలెక్టర్ ఇలా త్రిపాఠి తనిఖీ చేశారు. ఎన్యూమరేటర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సందేహాలుంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. ఆమె వెంట మున్సిపల్ కమిషనర్ ఎండీ.మునవ్వర్‌అలీ, అధికారులు ఉన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రా తనిఖీ

నల్లగొండ, నవంబర్ 6 : ప్రతినెల నిర్వహించే సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును తనిఖీ చేశారు. గోదాము వద్ద ఏర్పాటు చేసిన సెక్యూరిటీ, పరిసరాలను పరిశీలించారు. ఆమె వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ మోతీలాల్, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు విజయ్, కృష్ణమూర్తి ఉన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జేఏసీ నాయకులు

నల్లగొండ సిటీ, నవంబర్ 6: ఆర్టీసీలో ప్రైవేటు బస్సులు తగ్గించాలని, కొత్త బస్సులు కొనుగోలు చేసి ఉద్యోగులకు భద్రత కల్పించాలని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆర్టీసీ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసేందుకు గెజిట్ విడుదల చేసినప్పటికీ అపాయిమెంట్ డేట్ ప్రకటించి జీఓను విడుదల చేయడంలో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. ట్రేడ్ యూనియన్లను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించక పోతే డిసెంబర్ 5న సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు కేఎస్‌రెడ్డి, బాసాని వెంకటయ్య, రీజియన్ నాయకులు ఎన్ఆర్‌సీ రాజు, టీజే రావు, శ్రీనివాస్, ఈఎస్.రెడ్డి పాల్గొన్నారు.

ఎంజీయూ రిజిస్ట్రార్‌గా అల్వాల రవి బాధ్యతలు

బాధ్యతలు చేపట్టిన రిజిస్ట్రార్ అల్వాల రవి

రామగిరి, నవంబర్ 6: ఎంజీయూ రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ అల్వాల రవి బుధవారం వర్సిటీలోని తన చాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఎంజీయూలోని వివిధ విభాగాల అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.

దర్వేశిపురం ఆలయ హుండీ లెక్కింపు

నల్లగొండ సిటీ, నవంబరు 6 : కనగల్ మండలం దర్వేశిపురంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయ హుండీని ఎండోమెంట్ అధికారులు బుధవారం లెక్కించారు.87 రోజులకు రూ.13,82,680 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ జల్లేపల్లి జయరామయ్య, ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ సుమతి, గ్రామ మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మాజీ చైర్మన్లు ముత్తయ్య, నగేశ్‌గౌడ్, శ్రీను, భిక్షం, రాజేశ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

త్రిపురారం, నవంబర్ 6: త్రిపురారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో గురువారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ బాలు ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్‌లో 11 కేవీ లైన్ మార్చిడి పనులు జరుగుతున్నందున త్రిపురారం, బెజ్జికల్, మర్రిగూడెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు పేర్కొన్నారు. వాణిజ్య, గృహ వినియోగదారులు సహకరించాలని కోరారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం : మాదారంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

శాలిగౌరారం, నవంబర్ 6 : రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండలంలోని మాదారం కలాన్ గ్రామంలోని టీఆర్ఆర్ కాటన్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. రైతులు పత్తి కొనుగోలు కేంద్రాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, తాసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, మార్కెట్ కార్యదర్శి చీనానాయక్, మిల్లు యజమాని జోజిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

● బీసీ గురుకుల రీజినల్ కోఆర్డినేటర్ సంధ్యరాణి

రికార్డులను పరిశీలిస్తున్న రీజినల్ కోఆర్డినేటర్ సంధ్యారాణి

నందికొండ, నవంబర్ 6 : గురుకుల విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించడంతో పాటు వారిలో విద్యాప్రమాణాలు పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని బీసీ గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ సంధ్యారాణి సూచించారు. నాగార్జునసాగర్ హిల్‌కాలనీ బీసీ గురుకుల పాఠశాలను బుధవారం ఆమె సందర్శించారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, భోజన నాణ్యత, బోధనా పద్ధతులు, రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

సీఈఐఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

● డీఎస్పీ శివరాంరెడ్డి

నీలగిరి, నవంబర్ 6 : ప్రతి ఒక్కరూ సీఈఐఆర్‌పై అవగాహన కలిగి ఉండాలని, దీని ద్వారా బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను రికవరీ చేసేందుకు వీలుంటుందని నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి అన్నారు. ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న 26 మంది బాధితులకు వారి ఫోన్లను రికవరీ చేసి బుధవారం వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్ పోగొట్టుకున్న వారు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పొందవచ్చన్నారు. సెల్‌ఫోన్ పోయిన వారు వెబ్‌సైట్‌లోకి వెళ్లి మొబైల్ వివరాలు నమోదు చేసుకుంటే దానిని సులువుగా గుర్తించి రికవరీ చేసేందుకు వీలుంటుందని తెలిపారు. కార్యక్రమంలో నల్లగొండ వన్‌టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

● ఎంపీ కిరణ్‌కుమార్, ఎమ్మెల్యే వేముల వీరేశం

పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం, డెయిరీ చైర్మన్ అమిత్‌రెడ్డి

చిట్యాల, నవంబర్ 6 : సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం చిట్యాల, ఆరెగూడెం, పెద్దకాపర్తి గ్రామాల్లో కృష్ణ కాంటన్ మిల్లులో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని మదర్ డెయిరీ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డితో కలిసి వారు ప్రారంభించారు. సీసీఐ కేంద్రంలో ప్రైవేట్ వ్యాపారులను ప్రోత్సాహించవద్దని, బయ్యర్‌కు మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన వెంకట్‌రెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నార్కట్‌పల్లి : మండలంలోని చౌడంపల్లి గ్రామ శివారులో గల వరలక్ష్మి పత్తి మిల్లులో ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య, దూదిమెట్ల సత్తయ్య, బత్తుల ఊషయ్య, వడ్డె భూపాల్, బండా సాగర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దు

● ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

రామడుగు గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

హాలియా/పెద్దవూర, నవంబర్6 : రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఐకేపీ కేంద్రానికి తీసుకొచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి కోరారు. బుధవారం అనుముల మండలం రామడుగు గ్రామంలో, పెద్దవూర మార్కెట్ సబ్‌యార్డులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, ఏపీఎం కళావతి, నాయకులు కాకునూరి సత్యనారాయణ, కుందూరు వెంకట్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, పెద్దవూరలో పీఏసీఎస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, వైస్ చైర్మన్ గుంటుక వెంకట్‌రెడ్డి, తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

కృష్ణానదిలో చేప పిల్లల విడుదల

నందికొండ : నాగార్జునసాగర్ పైలాన్‌కాలనీలోని వీఐపీ పుష్కరఘాట్ వద్ద కృష్ణానదిలో చేప పిల్లలను వదిలే కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి ప్రారంభించారు. సాగర్ రిజర్వాయర్‌లో 13.72లక్షల చేప పిల్లలను వదిలినట్లు జిల్లా మత్స్యశాఖ అధికారి చరిత తెలిపారు. జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, మార్కెట్ చైర్మన్ శేఖర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, శ్రీను, రమణ, తాతీయులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం లబ్ధిదారుల సమస్యలు పరిష్కరిస్తా

● ఎమ్మెల్యే బాలూనాయక్

లబ్ధిదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలూనాయక్

దేవరకొండ రూరల్, నవంబర్ 6 : దేవరకొండ పట్టణంలోని డబుల్ బెడ్రూం ఇండ్ల లబ్ధిదారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. బుధవారం డబుల్ బెడ్రూం ఇండ్లను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. వాటిని పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరస్సింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమునా మాధవరెడ్డి, నాయకులు జానియాదవ్, పీఏసీఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, ఈఈ హుస్సేన్, డీఈ విద్యాసాగర్, ఏడీ సైదులు ఉన్నారు.

8న కామినేని ఆస్పత్రిలో శిశు వైద్య శిబిరం

నార్కట్‌పల్లి, నవంబర్ 6 : పట్టణ కేంద్రంలోని కామినేని దవాఖానలో ఈ నెల 8న నవజాత శిశువుల వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కామినేని మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ రామ్మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో చిన్న పిల్లలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు తల్లిదండ్రులకు శిశు సంరక్షణపై అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అనుభవజ్ఞులైన వైద్యులు రానున్నారని, ఈ అవకాశాన్ని నవజాత శిశువుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

9న ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

మర్రిగూడ, నవంబర్ 6 : మండల కేంద్రంలోని భారతి గార్డెన్‌లో ఈ నెల 9న ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తెలంగాణ డెవలప్‌మెంట్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి వినీల్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి గల రైతులకు ఉచితంగా ఎరువులను అందిస్తామన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అగ్రికల్చర్ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి, బోర్డు మెంబర్ మరికంటి భవాని రానున్నట్లు పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

మునుగోడు,నవంబర్,6 : మునుగోడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. నిబంధనల మేరకు తూకాలు వేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం కార్తికేయ కాటన్ మిల్లులోని సీసీఐ కేంద్రాన్ని పరిశీలించారు. ఆమె వెంట జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ హరీశ్, తాసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ విజయ్‌భాస్కర్, ఏఓ పద్మజ, ఆర్ఐ నాగరాజు, మార్కెట్ అధికారి రవీందర్, సీఓ సుఖేందర్ ఉన్నారు.

సన్నరకం ధాన్యం కొనేలా చర్యలు : సబ్ కలెక్టర్

మిర్యాలగూడ, నవంబర్ 6: మహేంద్ర చింట్లు, 101 రకం సన్న ధాన్యాన్ని రైస్ మిల్లర్లు, ఐకేపీ కేంద్రాల్లో కొనేలా చర్యలు తీసుకుంటున్నామని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తెలిపారు. బుధవారం తన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఆ రకం ధాన్యాన్ని రైస్ మిల్లర్లు కొనడం లేదని రైతులు తన దృష్టికి తీసుకొచ్చారని, వెంటనే మిల్లులను సందర్శించి రైస్ మిల్లర్లతో మాట్లాడాలని పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసీల్దార్‌ను ఆదేశించినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం ధాన్యం కొనుగోలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమావేశంలో డీఏఓ శ్రీనివాస్‌శర్మ, తాసీల్దార్ హరిబాబు, ఎంపీడీఓలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

విద్యుత్ 327యూనియన్ డివిజన్ కార్యవర్గం

మిర్యాలగూడ, నవంబర్ 6: విద్యుత్ 327 యూనియన్ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడిగా వై.ఆంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం పట్టణంలో సంఘం జిల్లా సెక్రటరీ ఎం. సురేశ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు.